
5లో

**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ గొప్ప కార్యక్రమం**

సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 20 ఏప్రిల్ 2025 | పేజీలు : 4

# సుపారి హత్య కేసును ఛేదించిన షాద్ నగర్ పోలీసులు

**ఒక అంతకుడు అరెస్ట్, ఒక కారు మరియు మూడు సెల్ఫోన్ లు స్వాధీనం.**

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 19) : తేదీ 13- ఏప్రిల్ 2025 నాడు ఫరూక్ నాగర్మండలం లింగారెడ్డి గూడ గ్రామపంచాయతీ సెక్రటరీ అర్జున్ షాద్ నగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు . ఏమనగా లింగారెడ్డి గూడా గ్రామ శివారులో గల ఎం ఎస్ ఎన్ కంపెనీ సమీపంలో ఎన్ హెచ్ 44 పక్కన కాళీ స్థలంలో గుర్తుతెలియని వ్యక్తులు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తిని గొంతు కోసి కడుపులో కత్తిపోట్లు పొడిచి చంపి పడేశారని అట్టి చనిపోయిన వ్యక్తి యొక్క వయసు 25 నుండి 30 సంవత్సరాలు కలిగి ఉండి చేయి పై జై బాలయ్య అని ఎడమ చేయి పై బాక్సు గుర్తు మరియు ఎడమ వైపు ఛాతిపై పచ్చ బొట్టు




కలిగి ఉన్నాడు అని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అతనిని కత్తితో పొడిచి హత్య చేసినట్లు కనపడుతుంది అని షాద్ నగర్ పోలీస్ లకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కె రామ్ కుమార్ అడిషనల్ డీసీపీ శంషాబాద్, హుస్సేన్ నాయుడు మరియు ఏసీపి షాద్ నగర్ ఆధ్వర్యంలో కేసును చేదించి చాకచక్యంగా అధికారులు నేరస్తుడిని పట్టుకోవడం జరిగిందని శనివారం పత్రిక సమావేశంలో వివరాలు వెల్లడించారు...

వివరాలు 2లో

## పదవి విరమణ పొందిన జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 19): కేశంపేట్ జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వీరారెడ్డి పదవి విరమణ పొందిన సందర్భంగా గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, నాయకులు ఘనంగా వీడ్కోలు తెలిపారు.

మండలకేంద్రంలోని బి ఎస్ వై గార్డెన్ లో పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారుశ్రీ వీరారెడ్డి పదవి విరమణ అభినందన సభ లో పాల్గొని వారిని సన్మానిస్తున్న పి ఆర్ టి యు టి ఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కొనగారి కృష్ణారెడ్డి గౌరవ అధ్యక్షులు పెద్దమారు రాఘవేం దర్ కేశంపేట మండల విద్యాధికారి ఎం.చంద్రశేఖర్ కేశంపేట్ జిహెచ్ఎం విద్యావతి మం డల అధ్యక్షులు కరుణాకర్ , కొత్తూరు మండల అధ్యక్షుడు సుల్తాన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కృష్ణ రాష్ట్ర

మిగతా 2లో

# ఇంజాపూర్‌లో హైడ్రా కొరడా

● స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీకి హైడ్రా షాక్

● అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన హైడ్రా

హైడ్రా మరోసారి ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. తాజాగా రంగారెడ్డి జిల్లాలో చర్యలు చేపట్టింది. వనస్థలీపురం,ఇంజాపూర్, కొండాపూర్‌లో హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేసింది.



సాయి సూర్య -తెలంగాణ డెస్క్:ఇంజాపూర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియను తెల్లవారుజాము నుంచే చేపట్టింది. పలు కాలనీలకు వెళ్ళే ప్రధాన రోడ్డును స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ ఆక్రమించింది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనిపై మున్సిపల్ అధికారులకు ఫిర్యా దు చేసిన చర్యలకు వెనుకాడారు. కంపెనీ యాజమాన్యానికి చెప్పిన పట్టిం చుకోలేదు. దీంతో రోడ్డు ఆక్రమణపై కాలనీవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. అక్రమ నిర్మాణంపై దర్యాప్తు చేపట్టారు. ఆ తర్వాత హైడ్రా అధికారులు.. రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశారు. మరోవైపు కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం సమీపంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. హఫీజ్‌పేట్ సర్వే నెంబర్-79లోని 39 ఎకరాల భూమిపై స్థల వివాదం కొనసాగుతోంది. వసంత హౌస్ పేరుతో నూతన కార్యాలయం నిర్మాణంతో పాటు భారీ షెడ్లను ఏర్పాటు చేశారు. ఈ స్థల వివాదంపై హైడ్రాకు ఫిర్యాదు రావడంతో భారీగా పోలీసు బందోబస్తు మధ్య కార్యాలయం కూల్చివేశారు. స్థలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్‌తో పాటు భారీ షెడ్లను జేసీబీలతో తొలగించారు.

# సుపారి హత్య కేసును ఛేదించిన షాద్ నగర్ పోలీసులు

(మొదటి పేజి (తరువాయి)

బండి ఆత్మకూరు మండలం నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చెందిన ఇద్దరూ చిన్నప్పటినుండి స్నేహితులు అయితే ఒక సంవత్సరం క్రితం మృతుడు లెవెన్ విన్నర్స్ ఆన్లైన్ క్యాపినో అనే ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ ను ఏ వన్ అయినా వెంకటేష్ కు మృతుడు కిలారి సాయి రాహుల్ మరియు నేరస్తుడు అయిన ఏ వన్ వెంకటేష్ అలియాస్ గుల్లి ఇద్దరు ఒకే గ్రామస్తులు దేవులాపురం గ్రామం చూపించి ఆడమని ప్రోత్సహిస్తాడు దానితో వెంకటేష్ అట్టి ఆటకు అలవాటు పడి దాదాపు 15 లక్షల వరకు పోగొట్టుకుంటాడు మరియు సాయి రాహుల్ మళ్లీ ఆన్లైన్ బెట్టింగ్ ఆట ఆడమని తప్పక డబ్బులు గెలిపిస్తానని ఆశ చూపి ఆడిస్తాడు కానీ నేరస్తుడు వెంకటేష్ అట్టి ఆట ఆడి మొత్తం మూడు లక్షల రూపాయలు పోగొట్టుకుంటాడు అప్పుడు ఇద్దరి మధ్య గొడవ జరిగి నేరస్తుడు వెంకటేష్ తన డబ్బులు ఇవ్వమని అడగగా మృతుడు ఇవ్వను ఏమి చేసుకుంటావో చేసుకో ఎక్కువ మాట్లాడితే నీ సంగతి చూస్తా నిన్ను చంపిస్తా అంటూ బెదిరించగా నేరస్థుడు ఇక వీడు అన్నంత పని చేస్తాడని వాడిని చంపాలని నిర్ణయించుకొని సూరారంలో తన స్నేహితులైన నంద్యాలకు చెందిన కార్ డ్రైవర్ తో కలిసి రోడ్డు పక్కన కత్తులు తయారు చేసే వారి వద్ద మూడు కత్తులు కొనుగోలు చేసి కుత్బుల్లాపూర్ లో ఏ.6 సహాయంతో ఒక కారు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు రెంటుకు తీసుకొని 12 ఏప్రిల్ 20 25 రాత్రి మృతుడు కిలారి సాయి రాహుల్ ను రంగారెడ్డి జిల్లా ఫరూక్ నాగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామ శివారులో ఎన్ ఎచ్ 44 రోడ్డు పక్కన గల నిర్మాణస్య ప్రదేశంలోకి పిలిపించి అందరూ కలిసి మద్యం సేవించి మృతుడిని కత్తులతో మెడపై కోసి కడుపులో చాతిపై పొడిచి హత్య చేసి శివాని అక్కడే వదిలేసి అతని ఫోన్ తీసుకొని ఏ1 వెంకటేష్ ముందు తన బైక్ పై వెళ్లి వెనకవ వచ్చిన




వారిని కిరాయికి తెచ్చిన కారులో అక్కడి నుండి పారిపోయి బాదురుపల్లి, గండి మైసమ్మ వద్ద ఉన్న ఎ.6 ఇంటి వద్ద ఆ రాత్రి తలదాచుకొని మరునాడు అక్కడి నుండి పారిపోతారు. ఇట్టి హత్యకు సహకరించిన వెంకటేష్ 50,000 రూపాయలు ఇచ్చి ఇంకా తర్వాత రెండు లక్షలు రూపాయలు ఇస్తామని ఒప్పుకుంటాడు మరియు ఏ.4 పదివేల రూపాయలు ఏ.5 కు 5000 రూపాయలు ఇచ్చారు. అని ప్రెస్ మీట్ లో తెలిపారు.

రామ్ కుమార్ అడిషనల్ డీసీపీ శంషాబాద్ ,హుస్సేన్ నాయుడు, పోలీస్ అధికారి, ఏసిపి రంగస్వామి షాద్ నగర్ ఆధ్వర్యంలో టెక్నికల్ సంజయ్ కుమార్ ఇన్స్పెక్టర్ ఎస్ ఓ టీ ,అండ్ సిఐటి సైబరాబాద్ వారి సహకారంతో కేసును 20 ఏప్రిల్ 2025 నాడు అరాంఘర్ చౌరస్తా వద్ద కేసు విచారణ అధికారి పి విజయ్ కుమార్ ఇన్స్పెక్టర్ షాద్ నగర్ పిఎస్ ఎస్ వెంకటేశ్వర్లు ఐడి ఎస్ఐ శరత్ మరియు సిబ్బంది సహకారంతో పై నేరాస్తిని పట్టుకోవడం జరిగింది ఇట్టి కేసు చాక్యంగా వ్యవహరించిన షాదనగర్ డివిజన్ పోలీస్ అధికారులను అభినందించి వారికి తగిన రివార్డులను పై అధికారుల ద్వారా ఇవ్వడం జరుగుతుందని పోలీసు అధికారులు పత్రిక సమావేశంలో తెలిపారు.

# అభివృద్ధికి 3 తిరిగి వెళ్ళుటకు 7

**అధికారుల నిర్లక్ష్యం నిధులు స్వాహా!**

**తిరిగి వెళ్లిన ఏడు కోట్ల రూపాయలు తేవాల్సిన బాధ్యత అధికారులదే**

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**




కొత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 19) అధికారుల నిర్లక్ష్యనికి ఏడు కోట్లు స్వాహా! ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి. శనివారం నాడు కొత్తూరు పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 2025-2026 ఆర్థిక సంవత్సరము ప్రత్యేక బడ్జెట్ సమావేశము సాధారణ సమావేశముకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండిఏ నిధుల నుండి 10 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగింది. మంజూరు అయినా బడ్జెట్ నుండి మూడు కోట్ల పనులు మాత్రమే పూర్తి చేసినారు. మిగతా ఏడు కోట్లకు సంబంధించిన పనులను పూర్తి చేయటంలో అధికారుల నిర్లక్ష్యం ప్రత్యేకంగా కనబడుతున్నది. ఏడు కోట్ల నిధులు తిరిగి పోవటానికి కారణమయ్యారు. తిరిగి వెళ్ళిన ఏడు కోట్ల రూపాయలను హెచ్ఎండిఎ నిధులను ద్వారా ఏ విధంగా తీసుకురావాలో వాటిని తిరిగి తీసుకొచ్చి గతంలో ఏ పనుల కోసమైతే తీర్మానాలు చేశారో, వాటిని తిరిగి పూర్తి చేయాల్సిన బాధ్యత పూర్తిగా అధికారులదే, అని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాల్ రాజు, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాధవి గోపాల్ గౌడ్, చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీను, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, హైమావతి, జయమ్మ, మాదారం నర్సిములు గౌడ్, ప్రసన్న యాదయ్య, కరుణశ్రీ మరియు పురపాలక సంఘం అధికారులు తదితరులు హాజరైనారు.

# పదవి విరమణ పొందిన జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు

(మొదటి పేజి (తరువాయి)



అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన చారి స్టేట్ ఉపాధ్యక్షురాలు లతా జిల్లా బాధ్యులు గంగామణి పాల్గొన్నారు. ఉపాధ్యాయుడు వీరారెడ్డి సార్ కు శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు వీరారెడ్డి పాఠశాలలో చాలాకాలం పనిచేసి విద్యార్థులకు సేవలందించారని అన్నారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు పదవీ విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మల్లేష్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెలగూడ తండా కొంగ గూడా అంగన్వాడి స్కూల్ లో పోషణ మహోత్సవ కార్యక్రమం



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 19): ఫరూక్ నగర్ మండల పరిధిలోని మెలగూడ తాండ కొంగా గూడ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో శనివారం సీడీపీఓ షబానా బేగం,అంగన్వాడీ టీచర్ మహేశ్వరి ఆధ్వర్యంలో చిన్నారులకు పోషణ పక్షంకార్యక్రమంలో భాగంగా చిన్నారులకు, గర్భిణులకు, బాలికలకు పోషక ఆహార పదార్థాల పై మహేశ్వరి టీచర్ అవగాహనకల్పించారు.పిల్లలకు మరియు తల్లులకు గర్భిణీ స్త్రీలకు పోషకాల గురించి, ఆహార సమతుల్యత పరిశుభ్రత వంటి అంశాల తో పాటు ప్రీ స్కూల్ గురించి అంగన్వాడీ టీచర్ వివరించారు.

పోషకాహారం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం,సీడీపీఓ షబానా బేగం, విలేజ్ సెక్రెటరీ శేఖర్, హెచ్ఎం శ్రవణ్ కుమార్, టీచర్ ఇంద్ర, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, రవి, రాజు, రఘు, మహిళాలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద జీవితం అందరికీ ఆదర్శం

## ఏఎంసీ డైరెక్టర్ చేదురు వెల్లి భాస్కర్ గౌడ్



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 19): స్వామి వివేకానంద గొప్ప ఆలోచనాపరుడు, వక్త, దేశభక్తుడని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురు వెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. ప్రపంచానికి హిందూ ధర్మం గురుంచి వివరించిన గొప్ప వ్యక్తి వివేకానంద అని కొనియాడారు. కేశంపేట మండల నిర్దవెల్లి గ్రామంలో స్వామి వివేకానంద స్వామి జీవిత సందేశం పుస్తకాల పంపిణీప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లో 200లు పుస్తకాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ సహకారం తో పంపిణీ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. స్వామి వివేకానంద గొప్ప ఆలోచనాపరుడు, వక్త, దేశభక్తుడని భాస్కర్ గౌడ్ అన్నారు. ప్రపంచానికి హిందూ ధర్మం గురుంచి వివరించిన గొప్ప వ్యక్తి వివేకానంద అని అన్నారు. 1893లో చికాగోలో జరిగిన సమావేశం లో హిందూ మతానికి ప్రాతినిధ్యం వహించి, హిందు ధర్మం గొప్పగా వివరించారాని తెలిపారు. ఆయన రచనలు ప్రజలకు జ్ఞానోదయం, కలిగిస్తాయని వివరించారు. ఈకార్యక్రమంలోస్కూల్ హెచ్ ఎం చంద్ర శేఖర్ రెడ్డిపంచాయతీ సెక్రెటరీ విజయ్,స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ కోడిగటీ నాగరాజు, టీచర్లు కరుణాకర్ గౌడ్ కృష్ణారెడ్డి, లత, భూదేవి,గంగమ్మ, సుమలత, విజయ్ కుమార్ నవనీత రజిత, అరుణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఖాజాపాషా దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, మాజీ ఉప సర్పంచ్ ఖాజాపాషా, రాజేందర్ రామకృష్ణ, సిలివేరు చంద్రయ్య, రొయ్యల జంగేష్, మోహిజ్ ఖాన్, గుడమోని జనకిరాములు, పట్నం జంగయ్య, కసబ్ వంశి, అంజద్ కసాబ్ శంకర్ తదితరులు పాలుగోన్నారు.

# ఇందిరమ్మ మండల కమిటీ మెంబర్లకు అవగాహన సదస్సు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 19):కేశంపేట మండల కేంద్రంలోని అల్వాల్ రైతు వేదికలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు కు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు కొత్త గా 12960 వచ్చిన దరఖాస్తుల్లో మొదటి విడతలో 2970 దరఖాస్తులను పరిశీలించి 786 మంది లబ్ధి దారులను ఎన్నుకొని వచ్చేనెల 5 వ తేదీ నుండి ఇంటి నిర్మాణాలను చేపట్టాలని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలియజేశారు. నాల్గువిడతల్లో ఇంటి నిర్మాణ డబ్బులను లబ్ధి దారులకు చేయించడం జరుగుతుంది అన్ని తెలియజేశారు. ఇండ్ల నిర్మాణం కోసం దశలవారీగా డబ్బులు ఎలా ప్రభుత్వం ఇస్తుందని వివరించారు. కార్యక్రమంలో మండల అధికారులు రవిచంద్ర కుమార్ రెడ్డి, నర్సింగ్ రావు,కిష్టయ్య ఎంపీటీ గీత ఇరిగేషన్, డిప్యూటీ తాసిల్దార్ గీత,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,మండల అధ్యక్షులు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ అప్ప,మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,రమేష్ , గిరి యాదవ్,సురేశ్,శ్రీను యాదవ్ రెడ్డి,రాజేందర్ రెడి,పర్వతాలు,వెంకటేష్,శ్రీనాథ్,,గోపాల్,దశరథం,నగేశ్,రాములు,రాజేందర్,ప్రకాశ్ గౌడ్ ,లింగం,సత్యం,కృష్ణ, అంజయ్య ,పెంటయ్య,యాదవ్, మహేశ్, అనసూయ,మహిళానాయకురాలు ,రాణి,లలిత, కళమ్మ,లలితమ్మ,మణెమ్మ,నర్సమ్మ ,అరుణమ్మ, తదితరులు,పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో మిషన్ త్రిబుల్ ఆర్ లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ, జాగ్రత్తలు, హెల్మెట్, సీట్ బెల్టు, ఉపయోగం, సైబర్ క్రైమ్ మోసాలు, డ్రగ్స్ వినియోగం, మిషన్ పరివర్తన్, 108 సిబ్బంది సహకారంతో సిపి ఆర్ గురించి అవగాహన సదస్సు నిర్వహి ంచారు. అవగాహన సదస్సులో ఎస్ఐ బి. యాదయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. శనివారం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని జయ గార్డెన్స్ లో గౌడకొండ్ల, పోలేపల్లి రాంనగర్, మాల్ . విటీ .నగర్ వాహన దారులకు, వారి తల్లిదండ్రులకు ,డ్రైవర్లకు , గ్రామ ప్రజలకు నల్లగొండ జిల్లా పోలీస్ కళా బృందం కళాకారులచే శనివారం అవగా హన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా ప్రాణాపాయంలో ఉన్న వారిని రక్షించాలని ,108 కి ఫోన్ చేయాలని, గుండెపోటు ఉన్నవారికి తక్షణమే సిపిఆర్ చేయాలని, దీనిపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి ఎస్సై బి .యాదయ్య, జాగృతి కళాకారులతో అవగాహన కల్పించారు .ప్రతి వాహనదారుడు నియమాలు తెలుసుకొని ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిస రిగా హెల్మెట్ పెట్టుకోవాలని, వాహనదా రులు ఇండికేటర్ తో పాటు కారు నడిపేవారు సీటు బెల్టు ధరించి అతివేగంతో వాహనం నడపరాదని వారు ప్రజలకు సూచించారు. వాహనదారునికి ప్రమాదం జరిగితే ఇంటి దగ్గర కుటుంబం ఎదురుచూస్తుందని ఆ విష యం తెలుసుకొని వాహనాలను సురక్షిత ంగా నడుపుకోవాలని వారు సూచించారు . సదస్సులో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించినందుకు పోలేపల్లి రాంనగర్ మాజీ ఎంపీటీసీ లు మునుకుంట్ల.శేఖర్ గౌడ్ ,వసం త్, వనం మైసమ్మ గుడి చైర్మన్ సిద్దగోని. కృష్ణ గౌడ్ , మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్ ,చింతపల్లి ఎస్సై బి. యాదయ్యను, కళాబృం దాన్ని అభినందించారు. వివిధ గ్రామాల ప్రజలు, వాహనదారులు ,డ్రైవర్లు, క్రూజర్ యూనియన్, ఆటో యూనియన్, పోలీస్ సిబ్బంది డి టి ఆర్ బి హెడ్ కానిస్టేబుల్ రాజు, గౌడకొండ్ల విపిఒ ఆర్. సైదయ్య, పోలేపల్లి రాంనగర్ విపిఓ చిరంజీవి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కార్యక్రమంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థిని గుడ్లనరం శివాని ప్రథమ స్థానంలో



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 19 రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించడం జరిగింది. సీనియర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థిని గుడ్లనరం శివాని ప్రథమ స్థానంలో, జూనియర్ విభాగంలో షేక్ సోనీ జి. ప.ఉ. పా, కొండ మల్లేపల్లి ప్రథమ స్థానం,, మండలి హిందూ జి. ప. ఉ. పా, కొండ మల్లేపల్లి ద్వితీయ స్థానం పొందడం జరిగింది. డి. ఇ. ఓ,,, శ్రీ బొల్లారం భిక్ష పతి గారు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. నాగేశ్వర రావు గారు అభినందించారు

# సొసైటీ రైస్ మిల్లులో హమాలీ కార్మికులను పెట్టుకోవాలని ధర్నా



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. సీతారాంపేట సొసైటీ రైస్ మిల్లులో స్థానిక హమాలీ కార్మికులను పెట్టుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా అల్ హమాలి జిల్లా కార్య దర్శి పి. బ్రమ్మయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ మాట్లాడుతూ

సీతారాంపేటలో పేదల భూములు గత నాలుగు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వము, అధికారులు ఇక్కడ స్థానిక రైతులకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు సీతారాంపేటలో ఉన్నటువంటి సొసైటీ రైస్ మిల్లులో ఇతర రాష్ట్రాల హమాలి కార్మికులను పెట్టుకున్నారు. కానీ స్థానిక హమాలీ కార్మికులను సీతారాంపేటలో ఉన్నటువంటి కార్మికులను పెట్టుకోవడం లేదు రెండు రోజులుగా వ్యవసాయ సొసైటీ రైస్ మిల్ యజమాన్యంతో మాట్లాడినా యజమాన్యం స్పందించడం లేదన్నారు. రెండు రోజులలో కార్మికులను పనిలో పెట్టుకోకపోతే ఉపాధి కల్పించేంతవరకు ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, మంచాల మండల కన్వీనర్ పోచమోని కృష్ణ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల జంగయ్య, కార్మిక నాయకులు.మార బుగ్గరాములు, కొండి గారి బుచ్చయ్య, పుల్లగాళ్ల గోపాల్, అమాలి కార్మికులు వీరయ్య, జంగయ్య, మాధవరెడ్డి, దర్శన్ రెడ్డి, రాంరెడ్డి, నరసింహ్మారెడ్డి, దుర్గయ్య, రమేష్, బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 19 చింతపల్లి మండలం మాన్సింగ్ తండకు చెందిన కుర్ర బాస్ నూతనంగా కొనుగోలు చేసిన మహేంద్ర ట్రాక్టర్ ను కొండమల్లేపల్లి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుబంధు రైతు బీమా వంటి అద్భుతమైన పథకాలను అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సబ్సిడీ ద్వారా రైతులకు ట్రాక్టర్లను అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర పవన్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరము, హేము,గోపాల్,రవి,దేవా,ఆనంద్,తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## 4.72 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 రాష్ట్రంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని విడతల వారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలంలోని ఆగాపల్లి కాఘజ్ ఘాట్, జాపాల, అస్మత్ పూర్ గ్రామాల్లో పర్యటించిన ఆయన 4.72 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 12,69,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలతో పాటు అధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్ ,రాచర్ల వెంకటేశ్వర్లు, గుండమోని జయమ్మమల్లేష్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో ప్రసాద్ రావు, డిఈ అబ్బాస్, ఏఈ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, ఎడమ నరేందర్ రెడ్డి, పల్లాటి



జయనందం, జెనిగే వెంకటేష్, రమేష్, ఎండి వాజీద్ , ఎర్పుల రాజు, బద్ధుల బాలరాజు, ఎర్పుల సంజీవ, దుసరి లావణ్యబాలశివుడు, లకుమల్ల కల్పన, శిల్పారెడ్డి, బొల్ల జగన్, పెర్క మూర్తి, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, బూరుగు ఐలేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, మండల అధ్యక్షులు రావుల రాఘవ, మంతని శివ యాదవ్, కసరమోని రాజేష్, బాలకోటి, మంతని వెంకటేష్, భాస్కర్ రైనా, పాండల శ్రీనివాస్, దాసరమోని అశోక్, ఆర్ల శ్రీకాంత్, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి పాపప్రాయశ్చిత్తం యేసు సిలువ మరణము ద్వారానే

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని, ఇబ్రహీంపట్నం ప్రాంతములోని అన్ని చర్చిల పాస్టర్లు ,క్రైస్తవ నాయకులూ సమైక్యంగా కలిసి యేసుక్రీస్తు వారి సిలువ మరణము , పునరుత్థాన సందేశాలను ప్రకటించే ఒక సువార్త ర్యాలీ “రన్ ఫర్ జీసస్”. నిర్వహించారు. ప్రపంచ శాంతికి , మానవుల పాపముల ప్రాయశ్చిత్తం కొరకు ప్రాణత్యాగం చేసి సిలువమరణం పొంది, తిరిగి మూడవ దినమున సమాధిని జయించి లేచిన యేసు క్రీస్తు ప్రభువును ప్రకటించడము ప్రతి క్రైస్తవ విశ్వాసి బాధ్యత. అలాంటి సువార్త ర్యాలీ ఇబ్రహీంపట్నం చర్చెస్ పాస్టర్స్ అసోసియేషన్ ద్వారా , ఆరాధన టివి పాల్ దేవప్రియం పుల్లా సహకారం తో గత కొన్నేళ్లుగా జరిగే రన్ ఫర్ జీసస్ ఇబ్రహీంపట్నం యంబీ గిల్గాల్ చర్చి నుండి పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా బృందావన్ కాలనీ ఎంబీర్ నగర్ మంచాల్ రోడ్డు లో ముగిసింది. . యేసు సజీవుడు , ఆయన మృతినొంది తిరిగి లేచియున్నాడు. యేసు దేవుణ్ణి విశ్వసించి నిత్యరాజ్యం చేరండి. అంటూ నినాదాలు చేస్తూ , పాటలు పాడుతూ సుమారు ఘనంగా ర్యాలీ జరిగింది .

# రైతుకు భూమికి ఉన్న బంధమే భూ భారతి

## ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి కన్వెన్షన్ హాల్, శంకర్ పల్లి బద్దం మాణిక్య రెడ్డి ఫంక్షన్ హాలు లో భూభారతి చట్టం-2025 పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేవేళ్ళ ఆర్డిఓ చంద్రకళ చదివి వినిపించారు.

ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు ఏవిధంగా న్యాయం జరుగుతుందని వివరించారు. ధరణి ద్వారా రైతులు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

సదస్సులలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించిందని అన్నారు. భూమి హక్కుల భద్రతకు, భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి అమల్లోకి తెచ్చిందని అన్నారు.ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టం గురించి రైతులకు సవివరంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మే మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.

భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. భూసమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను




పరిశీలించుకోవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇదివరకే ధరణి లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారించడం జరుగుతుందని, మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. మీకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు అప్పీలు చేసుకునేందుకు ఈ చట్టం అవకాశం కల్పించిందని అన్నారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పెంటయ్య గౌడ్, సురేందర్ , ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి పై సస్పెన్షన్ వేటు..!

### సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన ఆర్జెడి విజయలక్ష్మి..!

### సాయి సూర్య దినపత్రిక లో వచ్చిన వార్తకు స్పందించిన అధికార యంత్రాంగం..!

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి:-

రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడెం మండలం పెద్దఎల్కిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం.వెంకట్ రెడ్డి ప్రమోషన్ కోసం తన పుట్టిన తేదీని సర్వీస్ పుస్తకంలో మార్చుకొని ప్రమోషన్ కోసం ఫేక్ వికలాంగుడి సర్టిఫికెట్ సృష్టించిన వైనాన్ని "సాయి సూర్య దినపత్రిక " కథనాలు ప్రచురించడంతో విచారణ జరిపిన అధికారులు అతనిపై సస్పెన్షన్ వేటు వేశారు. అతని సస్పెండ్ చేస్తున్నట్టు ఆర్జేడీ విజయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు సస్పెన్షన్ వేటు తర్వాత అతనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి అతడు తీసుకున్న వేతనాన్ని రికవరీ చేసేందుకు మరియు అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు కూడా వెనకడమని అన్నారు...



**PROCEEDINGS OF THE REGIONAL JOINT DIRECTOR OF SCHOOL EDUCATION: HYDERABAD.**

**Present: E.VijayaLakshmi, MA.,B.Ed.**

Rc.No. 0876/B1/2025 Date:19.04.2025

Sub:- Public Service - **Sri.M.Venkat ReddyGHM, ZPHS Pedda Elikicherla, Chowderiguda MdlRanga Reddy** District - Suspension from Service – Orders – Issued.

Ref:- 1.Lr.No.1/2025, Dt.18.02.2025 of Democratict Teachers Federation, Rangareddy District.
2.DSE, TG.,Hyd. Proc.Rc.No.491/Ser.IV/2025, Dated:25.02.2025.
3. This Office Proc.Rc.No.Spl/B1/2025, Dated:10/04/2025.
4. This Office Proc.Rc.No. 0876/B1/2025, Dt:16.04.2025.
5. Letter received from the Head Master, ZPHS Karwanga, Telkapally Mdl, Nagarkurnool District ., Dated:17.04.2025
6. Leteer received from the Mandal Educational Officer, Telkapally Mdl, Nagar Kurnool District., Dated:17.04.2025
7.DEO Rangareddy District Lr.No.713/A5/2025, Dt:17.04.2025.
8. Telangana (CCA) & Conduct Rules, 1991.

@@@@

Where it has come to the notice of the Govt. of Telangana / Undersigned who is the competent authority (Appointing Authority/any other competent authority) alleging that **Sri.M.Venkat Reddy,GHM ZPHS Pedda Elikicherla, Chowderiguda Mdl Ranga Reddy** District regarding Wrongly entered Date of Birth in Original Service Register as 05-04-1965 instead of 05-04-1963 and continuing as GHM vide ref 1st to 7th cited.

And whereas disciplinary proceedings against **Sri.M.Venkat Reddy,GHM ZPHS Pedda Elikicherla, Chowderiguda Mdl Ranga Reddy** District are contemplated.

And where the Govt. of Telangana / Undersigned who is the competent authority (Appointing Authority/any other Competent authority) after careful consideration of the Enquiry report, available material and having due regard to the circumstances of the case, are satisfied that it is necessary to place **Sri.M.Venkat Reddy, GHM ZPHS Pedda Elikicherla, Chowderiguda Mdl Ranga Reddy** District under suspension.

Now, therefore, in exercise of the powers conferred by Rule 8 (2) (a) of Telangana (CCA) & Conduct Rules, 1991, the Govt. of Telangana / Undersigned who is the competent authority (Appointing Authority/any other Competent authority) hereby place the said **Sri.M.Venkat Reddy,GHM ZPHS Pedda Elikicherla, Chowderiguda Mdl Ranga Reddy** District under suspension from the date of communication of this order and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings relating to the charges.

It is further ordered that, during the period this order remains in force, **Sri.M.Venkat ReddyZPHS Pedda Elikicherla, Chowderiguda Mdl, Ranga Reddy** District shall not leave the Head Quarters without obtaining the prior permission of the undersigned and he is eligible for suspension allowances as per rules.

The receipt of the proceedings should be acknowledged.

**REGIONAL JOINT DIRECTOR OF SCHOOL EDUCATION, HYDERABAD.**

To,
The individual concerned through the District Educational Officer, **Ranga Reddy** District.
Copy to the District Educational Officer, **Ranga Reddy** District.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ గొప్ప కార్యక్రమం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీం పట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆగపల్లి ,కాగజ్ ఘట్,జా పాల్,అస్మత్ పూర్ గ్రామలలో ప్రారంభించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డిరంగారెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, ఆప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లోమార్కెట్ కమిటీచైర్మన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ హన్మంత్ రెడ్డి, అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.